
DRAVIDIAN UNIVE


DRAVIDIAN UNIVERSITY
24th FOUNDATION DAY CELEBRATIONS
October 2021 at 11:00 AM


UNIVERSITY
24th FOUNDATION DAY CELEBRATIONS




ENE - HDPE
HDPE




DRAVIDIAN UNIVERSITY



# ఘనంగా ద్రావిడ విశ్వవిద్యాలయ 24వ వ్యవస్థాపక దినోత్సవం

**తేది: 07.10.2021**

ద్రావిడ విశ్వవిద్యాలయ 24వ వ్యవస్థాపక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అక్టోబర్ 20న వర్శిటీ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా కందుకూరి వీరేశలింగం పంతులు ఆడిటోరియంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉదయం 11.00 గంటలకు ప్రారంభమైన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వర్శిటీ వైస్–ఛాన్సలర్ ఆచార్య తుమ్మల రామకృష్ణ గారు పాల్గొనగా వ్యవస్థాపక దినోత్సవ సందేశాన్ని పొట్టిశ్రీరాములు తెలుగు వర్శిటీ మాజీ రిజిస్ట్రార్ ఆచార్య ఎన్.భక్తవత్సల రెడ్డి గారు ఇచ్చారు. అదేవిధంగా గౌరవ అతిథిగా వర్శిటీ రెక్టార్ ఆచార్య సిహెచ్.ఎ.రాజేంద్రప్రసాద్ గారు, రిజిస్ట్రార్ డా.ఎ.కె.వేణుగోపాల్‌రెడ్డి గారు పాల్గొనగా వర్శిటీ డీన్ అకడమిక్ అఫైర్స్ ఆచార్య ఎస్.అక్యుటర్ బాబు గారు సభకు అధ్యక్షత వహించగా వర్శిటీ ఈసీ మెంబర్ ఆచార్య ఎన్.సుశీల పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వర్శిటీ వైస్–ఛాన్సలర్ ఆచార్య తుమ్మల రామకృష్ణ గారు మాట్లాడుతూ... ఇదొక పవిత్ర దినమని, త్రికరణ శుద్ధిగా జరుపుకునే పండుగలాంటిదని అన్నారు. 24వ వ్యవస్థాపక దినోత్సవం అంటేనే దాదాపు మన విశ్వవిద్యాలయం ప్రారంభమై పాతికేళ్ళు కావస్తోందని అన్నారు. ఈ ప్రాంతానికి, విశ్వవిద్యాలయానికి తాను కొత్త అని, కానీ ఏ మహనీయుని మస్తిష్కంలో ద్రవిడ విశ్వవిద్యాలయం అనేది ఒకటి ఉంటే బావుంటుందని ఆలోచన ఎవరికి వచ్చిందో తెలియదు కానీ.. ఆ క్రమంలో ముందుగా స్మరించాల్సింది మాత్రం పద్మ శ్రీ డా.నందమూరి తారకరామారావు గారని అన్నారు. ఈ విశ్వవిద్యాలయం ఇక్కడికి రావడానికి ఎంతో మంది కారకులని, దాదాపు పదేళ్ళు ఆచార్య సి.ఐ.సుబ్రమణ్యం గారు ఈ విశ్వవిద్యాలయం కోసం కలలుగన్నారని, కలలు కంటే సరిపోదని సాకారం కావాలని, సాకారం కావాలంటే పెద్ద మనస్సు, విశాలమైన మనస్సు ఉండాలన్నారు. ఆర్యులు, ద్రవిడులు అనేటువంటి రెండు విభాగాలున్నాయని, మూలవాసీలందరూ ద్రవిడులని, బయట నుండి వచ్చిన వారు ఆర్యులని స్థూలంగా, ద్రావిడ భాషలు అన్నప్పుడు తమిళం, కన్నడం, తెలుగు, మళయాలం అని, ఆర్యుల శతాబ్దానికి తమిళం ఉందని, 8, 9 శతాబ్దాల్లో కన్నడం ఉందని, 11వ శతాబ్దంలో తెలుగు వచ్చిందని అంటారన్నారు. ఈ భూమి మీద మనిషి ఎప్పుడు పుట్టాడో, భాషలు ఎప్పుడు ఉత్పన్నమయ్యాయో సంఖ్యాపరంతో ఉన్న మనిషి ఒక మాధ్యమాన్ని తనలో ఉన్నటువంటి ఆలోచనలని, తనలో ఉన్నటువంటి స్పందనలని, తనలోని రకరకాల భావోద్వేగాల్ని ఇతరులతో పంచుకోవడం ఈ భూమి ఒకరు కాకుండా ఇద్దరు పుట్టినప్పుడు జరిగివుంటుందన్నారు. అందుకనే కథను కూడా తాను చెప్పమంటే ఈ భూమి మీద ఇద్దరు వచ్చివుంటేనే కథ అప్పుడే పుట్టివుంటుందని చెప్తానని అన్నారు. అందుకే మహా కవి శ్రీశ్రీ అన్నట్లు “మానవుడా.. మానవుడా.. భూఅంతరాల మధ్య దిగంతారాల మధ్య ప్రవహించిన మానవుడా.. ఓ మానవుడా..” అంటే ఈ అభివృద్ధికి అంతటా కూడా మనిషి, భాషే కారణమని అన్నారు. ఇది పరంపరంగా ఒకరి నుండి మరొకరికి వస్తూవుందే కాబట్టి మానవ జాతి ఈ స్థాయికి ఎదిగిందని అన్నారు. అందుకని ఈ ద్రవిడ ప్రాంతంలో తెలుగు, తమిళం, మలయాళం, కన్నడతో పాటు 27 భాషలున్నాయని, అయితే వీటిలో లిపి వున్నవి కొన్ని అయితే లేనివి మరెన్నో ఉన్నాయని అన్నారు. దాదాపు 1100 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఒక పెద్ద విశ్వవిద్యాలయం ద్రావిడ విశ్వవిద్యాలయం అని అన్నారు. ఈ వర్శిటీలో రెండు విభాగాలతో ప్రారంభమై

27 విభాగాలతో నడుస్తోందని అన్నారు. ద్రావిడ విశ్వవిద్యాలయం కుప్పం లాంటి మారుమూల ప్రాంతంలో ఉన్నా ఇక్కడ ప్రకృతి, వాతావరణం ఎంతో ఆహ్లాదకరంగా ఉంటుందని అన్నారు. ఇక్కడ ఉన్న భవనాలు ఏ విశ్వవిద్యాలయాల్లోనూ లేదని తెలిపారు. తాను దాదాపు 5 వర్శిటీల్లో పని చేశానని, 20కి పైగా విశ్వవిద్యాలయాలు సందర్శించి వుంటానని అయితే ఎక్కడా ఇలాంటి వర్శిటీనీ ఎక్కడా చూడలేదని అన్నారు.

పొట్టి శ్రీరాములు తెలుగు వర్శిటీ మాజీ రిజిస్ట్రార్ **ఆచార్య ఎస్. భక్తవత్సల రెడ్డి** గారు ద్రావిడ విశ్వవిద్యాలయ వ్యవస్థాపక దినోత్సవ సందేశాన్నిస్తూ... ద్రావిడ విశ్వవిద్యాలయ వ్యవస్థాపక దినోత్సవం రోజన మీ ముందుండటం చాలా సంతోషంగా ఉందని అన్నారు. అయితే తనని ఈ వేడుకలకు రావాలని పిలిచినప్పుడు కొద్దిగా జంకినట్లు తెలిపారు. అందుకు కారణం తానెప్పుడు ఒకే ఒక రంగంలో స్థిరంగా ఉండేవాడిని కాదని, సాహిత్యం నుండి బయలుదేరి అటు భాషాశాస్త్రం, ఇటు తులనాత్మకం, అటు జానపద విజ్ఞానం అంటూ ఆల్‌రౌండర్‌గా తిరిగేవాడినని అన్నారు. ద్రవిడియన్ కల్చర్ మీద మాట్లాడమన్నప్పుడు నాకు చాలా సంతోషం వేసిందన్నారు. అయితే దాని గురించి ఏమి చెప్పాలని ఆలోచించినప్పుడు భయమేసిందన్నారు.కారణం సంస్కృతి మనదని, మనకు తెలిసిందని, మనందరి అనుభవంలో ఉందని, రెండో విషయం ప్రపంచీకరణ నేపథ్యం మనయొక్క జీవన విధానం ఎలాంటి మార్పులు తీసుకొస్తుందో అందరికీ తెలుసని, తాను ఆ విషయాల గురించి చెప్పడం లేదని, కానీ అంతర్జాతీయ సంస్థలైన యునెస్కో లాంటివి కూడా ఈ రోజు ప్రపంచీకరన నేపథ్యంలో మేము కూడా భాగమే అని రావడమే చాలా బాధగా వుందన్నారు. 1989వ సంవత్సరంలో జరిగిన కన్వెన్షన్‌లో ఫోక్‌లోర్ అండ్ కల్చర్ అనేటివి మానవుని యొక్క సుస్థిరాభివృద్ధిలో చాలా ముఖ్యమైన అంశాలు అని వాళ్ళు దాన్ని స్థాపించి, ఆ సంస్థలో భాగస్వామ్యం కలిగిన ప్రతి దేశాన్ని కూడా మీరు కల్చర్‌ని, ఫోక్‌లోర్‌ని సేకరించి, అధ్యయనం చేసి దాన్ని మీ ప్రజల యొక్క జీవన విధానంలో దానికి భాగస్వామ్యం కల్పించాలని వారు చెప్పినట్లు తెలిపారు. దాని ప్రకారం కొన్ని వందల కోట్లు దాని మీద ఖర్చు పెట్టారని అన్నారు. ఆ తరువాత 2004 దాకా ఆ సంస్థ కల్చర్, ఫోక్‌లోర్ యొక్క అవసరాన్ని పదేపదే చాలా చాలా కన్వెన్షన్ల ద్వారా, చాలా ప్రాజెక్టులు ఇవ్వడం ద్వారా స్థాపించడం జరిగిందన్నారు. కానీ ఏమి జరిగిందో ఏమో తెలియదని 2004 వచ్చేటప్పటికి యునెస్కో లాంటి సంస్థలో ఒకరకమైనటువంటి ఒక మార్పు వచ్చిందన్నారు. అప్పటి దాకా సమాజానికి సంబంధించిన జానపద విజ్ఞానం సంస్కృతికి ఇచ్చినటువంటి ప్రాముఖ్యత 2004 నుండి తగ్గించడం జరిగిందన్నారు. 1986వ సంవత్సరంలో కేంద్ర సాహిత్య అకాడమీ "ఇంటిగ్రేటెడ్ హిస్టరీ ఆఫ్ ఇండియన్ లిటరేచర్" అనే ఒక పెద్ద ప్రాజెక్టును తీసుకురావడానికి రెండు లేదా అంతకన్నా ఎక్కువ భాషలు వచ్చిన వారిని 30 మందిని ఢిల్లీకి పిలిపించారని, అందులో తాను కూడా ఒకరని అన్నారు. అయితే వారు అందులో పెట్టిన ఒక స్కీము ఏమిటంటే ఒక 10 సంపుటాలుగా తీసుకురావాలని, ఒక్కొక్క శతాబ్దం ఒక సంపుటంలాగా తీసుకురావాలని ప్లాన్ చేశారని అన్నారు. ఇందులో 1800 నుండి 1899 దాకా భారతదేశ సాహిత్య చరిత్రలో వచ్చిన మార్పుల్ని ప్రతి ఐదేళ్ళకి తీసుకుని ఏ సాహిత్యంలో ఏమి జరిగిందని ప్లాన్ చేశారని అన్నారు. అయితే రిజల్ట్ దగ్గరకొస్తే అన్ని భాషలకు పూజ్యం వస్తుందని, ఒక బెంగాలీ సాహిత్యానికి మాత్రం అన్ని మార్పుల వస్తాయని అన్నారు. ఎందుకలా వస్తుందంటే విద్యా బోధన మొట్టమొదట జరిగింది కలకత్తాలో గనుక.. ఆ కలకత్తాలో ఎప్పుడైతే జరిగిందో, ఎప్పుడైతే ఎక్కువైందో విద్యకు సంబంధించిన, బోధనకు సంబంధించిన కార్యక్రమాలు ఎక్కువ కావడం వలన సాహిత్యంలో, భాషలో, సంస్కృతిలో చాలా అభివృద్ధి వచ్చిందన్నారు. వారి ఉద్దేశం 19వ శతాబ్దంలో బెంగాలీ సాహిత్యం

అభివృద్ధి చెందిందని చెప్పడానికి వారు చెప్పారని అన్నారు. కానీ ఇది చదువుతున్నప్పుడు నాకు అనిపించింది... సార్ మనకు ఒక సాహితీ చరిత్ర కాదు మనం చదువుతున్నది.. కొన్ని భాషలను మనం చేసినప్పుడు ఈ హిస్టరీతో మనకేం సంబంధం అని చెప్పానని అన్నారు.

మనం సంస్కృతుల గురించి ఆలోచించాల్సిన అవసరం ఉందని అన్నారు. సమాజం ఒక తరం నుంచి ఇంకో తరానికి మారే క్రమంలో ఎన్నో మార్పులు వస్తుంటాయని, ఆ మార్పుల్ని అర్థం చేసుకుని సమన్వయించుకుని అది ఒక తరం నుంచి ఇంకో తరానికి భాగస్వామ్యంగా మారుతూ వస్తూ ఉంటుందని అన్నారు. ఎప్పుడైతే సమాజానికి చలనశీలత్వం ఉందో.. ఆ చలనశీలత్వం సంస్కృతికి కూడా ఉంటుందని అన్నారు. ఎందుకంటే సమాజానికి సంబంధించింది కాబట్టి.. సమాజం ఎప్పుడైతే డైనమిక్ అనుకుంటామో దానికి సంబంధించిన సంస్కృతి కూడా డైనమిక్ అని అన్నారు. కాబట్టి గతంలో ఉండేది ఇప్పుడు అవసరం లేకపోవచ్చని, అయితే గతంలో ఉన్నది ఇప్పుడు అవసరం అని, తీసుకోవడంలో తప్పులేదని అన్నారు.

సైద్ధాంతికత ప్రతి సమాజం స్వతంత్ర అస్తిత్వం కలిగిందని, అయితే మనుగడ కోసం ఇతర సమాజాల మీద ఆధారపడక తప్పదని అన్నారు. ఇది ఒక పరస్పర ఆధారిత సమాజమే కానీ నేనే అని చెప్పడానికి అవకాశమే లేదని అన్నారు. కాబట్టి సైద్ధాంతికంగా ప్రతి సమాజం స్వతంత్ర అస్తిత్వం కలిగిందే అయినా మనుగడ కోసం ఇతర సమాజాలపై ఆధారపడక తప్పదని అన్నారు. ఈ విషయాలు మనం అర్థం చేసుకున్నప్పుడే సంస్కృతి యొక్క పరస్పర ఆధారిత గుణాన్ని మనం అర్థం చేసుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. సంస్కృతి ఎప్పుడు గానీ వ్యవస్థలమయం.. అంటే ఒక వ్యవస్థ ఉంది అంటే సమాజం మొత్తం దాన్ని అంగీకరించిందని అర్థం అన్నారు. సమాజంలో అందరూ ఉన్నా కూడా సంస్కృతితో కొంత మందికే అవగాహన, గౌరవం, అనుసరించాలన్న తపన ఉంటుందని.. వాళ్ళే ఈ సంస్కృతిని ఒక తరం నుండి ఇంకో తరానికి వెళ్ళడానికి ప్రధాన కారణమవుతారని అన్నారు. కాబట్టి దీని వెనుక ఒక వ్యవస్థ ఉందని.. మనిషి బతకడానికి కావాల్సిన కూడు, గూడు, గుడ్డ సంపాదించుకునే క్రమంలో ఏర్పరుచుకున్న వ్యవస్థలో బోలెడన్ని ఉన్నాయని అన్నారు. అదేవిధంగా పనిపాటల్లో ఆటపాటల్లో, ప్రదర్శనల్లో ఏర్పరుచుకున్న వ్యవస్థలున్నాయని, ఒక్కొక్కటి చెప్పాలంటే మీరు ఎంత లోతుకు వెళ్తే అంత దీని గురించి చెప్పవచ్చని అన్నారు.

ద్రావిడ సాహిత్యంలో భాగంగా సాహిత్యాన్ని తీసుకున్నప్పుడు ప్రధానంగా వస్తు పరంగా మనం ఏవిధంగా తులనాత్మక అధ్యయనం చేయడానికి అవకాశం ఉందని, ఈ వస్తు పరంగా తీసుకున్నప్పుడు అటు పురాణాలు, పురాణాంతర్గత కథలు అవి కవితా వస్తువులుగా అవుతుందని అన్నారు. ద్రావిడ భాషల్లో 9వ శతాబ్దానికి ముందు పురాణాలు గానీ, పురాణాంతర్గత కథలు గానీ సాహిత్యంలో భాగం కాలేదనేది పబ్లిష్ అయిన పుస్తకాల ద్వారా తెలుస్తుందన్నారు.

నటరాజ రామకృష్ణ గారు ఎప్పుడు ఒక విషయం చెప్పేవారని.. దేవదాసీ సిస్టం అనేది మనకు ద్రావిడ ప్రాంతంలో అన్ని భాషల్లో ఉందని, కానీ ఒక్కొక్కరు ఒక్కొక్క కాలంలో ఒక్కొక్క రకమైనటువంటి పనిచేశారని, అది ఏమనేది అందరికీ తెలుసని అన్నారు. అందులో ప్రధానంగా గర్భగుడిలో కుంభహారతి ఇచ్చేవారని, ఆ దేవదాసీలు వేరని, వారికి సమాజంలో చాలా పవిత్రమైనటువంటి స్థానం కల్పించింది ద్రావిడ సంస్కృతి అన్నారు. ఈ రెండో కేటగిరిలో అదే దేవాలయంలో ఉన్న నాట్య మండపాల్లో నాట్యం చేసేవారు రంగభోగం జరిపించేవారని అన్నారు. సమాజంలో ఒక ఉన్నతస్థాయికి వచ్చిన వారి కోసం దేవాలయాల మండపాల్లో

నాట్యం చేసే దేవదాసీలని అన్నారు. కేరళలో దేవదాసీ సిస్టం ప్రత్యక్షంగా కనపడటం లేదని అన్నారు. కేవలం దేవదాసీలు సంఘంలో పేరు ప్రఖ్యాతలు ఉన్నటువంటి వారి గురించి గొప్పగా చెప్పడానికే తీసుకున్నారని అన్నారు. దేవాలయాల్లో ఉన్నటువంటి దేవతలను రక్షించడానికి కూడా దేవతలు ఉన్నారని అన్నారు. అది భైరవ, కాలభైరవ లాంటివి మనకు కనిపిస్తుందని అన్నారు. ద్రావిడ సంస్కృతిలో ప్రధానంగా కౌటుంబిక, సామాజిక, అనుబంధ, అనురాగం, బంధం కలుపుకోవడం, పిల్లలు సంపదగా భావించడం ప్రధానంగా చెప్పవచ్చని తెలిపారు.

అనంతరం ఆచార్య ఎన్.భక్తవత్సల రెడ్డి గారిని వర్శిటీ తరపున శాలువాలు, పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పీఠాధిపతులు, విభాగాధిపతులు, కేంద్రాధిపతులు, బోధన, బోధనేతర సిబ్బంది, పరిశోధక విద్యార్థులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

**– డా.పి.మురళీకృష్ణారెడ్డి, పిఆర్ఓ, ద్రావిడ విశ్వవిద్యాలయం, కుప్పం**